క్లుప్తంగా

వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

కందుకూరు: మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ బుట్టి బాలరాజ్ మాట్లాడుతూ.. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 హక్కులను నిర్వీర్యం చేస్తూ, నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి.. కార్పొరేట్లకు అనుకూలంగా అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలన్నారు. మే 1న కందుకూరులో నిర్వహించనున్న మేడేకు అన్ని రంగాల కార్మికులు తరలి రావాలని పిలుపునిచ్చారు. సీపీఎం, సీఐటీయూ నాయకులు ఆర్.చందు, ఎన్.నర్సింహ, భరత్, జి.నరసింహ, పి.యాదయ్య, మహిపాల్‌గౌడ్, శ్రీశైలం, అంజయ్య, శ్రీనుముదిరాజ్, రాజు, గణేశ్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయండి

తుక్కుగూడ: బీఆర్‌ఎస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ తుక్కుగూడ మున్సిపాలిటీ సీనియర్ నాయకుడు బాకరం వెంకట రాజిరెడ్డి కోరారు. శుక్రవారం పుర పరిధి ఇమామ్‌గూడలో ఆయన మాట్లాడారు. కేసీఆర్.. తెలంగాణ సాధన కోసం ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్.. 25 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా వరంగల్ జిల్లాలో నిర్వహించే రజతోత్సవ బహిరంగకు పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

రోడ్డు పనులు పూర్తి చేయండి

హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్ డివిజన్ పరిధిలో చేపట్టిన రోడ్డు మరమ్మతు పనులు పూర్తి చేయాలని బీజేపీ జిల్లా నాయకుడు ఆరుట్ల సురేష్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి ప్రజలు నివసించే కాలనీల్లో రోడ్డు పనులను అసంపూర్తిగా ఆపేశారని తెలిపారు. ప్రశ్నించే వారు లేరనే ధైర్యంతోనే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కౌన్సిల్ సభ్యులు బెంగరబోయిన సురేష్, శ్రీకాంత్, సిద్దు ముదిరాజ్, వరలక్ష్మి పాల్గొన్నారు.

ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు

పోలీసులకు బీజేపీ నేతల ఫిర్యాదు



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

చేవెళ్ల: ప్రధాని మోదీపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ మండలాధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి చేవెళ్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం మేడిపల్లి కలాన్ గ్రామానికి చెందిన పత్తి మహేష్ తన సోషల్ మీడియా అకౌంట్లలో పహల్గాం దాడిని ప్రధాని మోదీయే చేపించారని ఆరోపించినట్లు పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై కేసు నమోదు చేసి, తగు చర్యలు తీసుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. బీజేపీ నాయకులు కుంచం శ్రీనివాస్, శర్వలింగం, అడెట్ల శ్రీనివాస్, కృష్ణ గౌడ్, ఇంద్రాసేనారెడ్డి, మధుసూధన్‌రెడ్డి, మధూకర్‌రెడ్డి, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న శ్రీశైలం

నందిగామ: మండల పరిధిలోని చేగూరులో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మంకాల శ్రీశైలం శుక్రవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ.. ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. పరిసర గ్రామాల ప్రజలు, వాహనదారులు చేగూరు మీదుగా రాకపోకలు సాగిస్తారని వారితో పాటు గ్రామస్తులకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశానని.. వేసవి ముగిసే వరకు కొనసాగిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శ్రీశైలంను అభినందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, రాజు, అంజం, భాస్కర్, నరేందర్, సాములయ్య, రాజు, నర్సింహ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

చెరువుల చెంత.. సందర్శకుల చింత

ఆహ్లాదం పంచాల్సిన చెరువులు దుర్వాసన వెదజల్లుతున్నాయి. నిర్వహణ కొరవడి మురికి తటాకాలుగా దర్శనమిస్తున్నాయి. అపరిశుభ్రతకు తోడు చెరువుల్లో గుర్రపుడెక్కతో సందర్శకులు ఇబ్బంది పడుతున్నారు. సెద తీరేందుకు అయిష్టత చూపుతున్నారు.

- చెరువుల్లో పరుచుకున్న గుర్రపుడెక్క..
- చెత్తాచెదారంతో అపరిశుభ్రత
- తొలగింపు చర్యలు శూన్యం
- మురికి తటాకాలుగా దర్శనం
- ఆహ్లాదం కరువైందంటున్న స్థానికులు



గుర్రపుడెక్కతో మీర్‌పేట మంత్రాల చెరువు

మీర్‌పేట: పురపాలిక పరిధి చెరువులను గుర్రపుడెక్క పూర్తిగా కమ్మేసింది. ఏ మాత్రం చెరువు ఆనవాళ్లు కానరాకుండా పరుచుకుంది. అయినప్పటికీ సంబంధిత అధికారులు తొలగింపునకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఫలితంగా చెరువులు మురికి కూపాలుగా దర్శనమిస్తున్నాయి. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూడు చెరువుల్లో గుర్రపుడెక్క నిండిపోయింది. చందన చెరువు, మంత్రాల చెరువులను పూర్తిగా కప్పేయగా.. పెద్ద చెరువులో కొంత భాగం కమ్మేసింది. గతంలో ఆహ్లాదం పంచిన చెరువులు.. ప్రస్తుతం పట్టణీకరణ, నిర్వహణ కొరవడి మురికి తటాకాలుగా మారాయి.

ఏదాది కాలంగా..

చెరువుల సుందరీకరణకు గత ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు విడుదల చేసింది. తొలుత చెరువుల్లోని గుర్రపుడెక్కను తొలగించి, అభివృద్ధి చేశారు. కానీ ఏడాది కాలంగా నిర్వహణ సరిగా లేకపోవడంతో చెరువుల కళ మసకబారి, అపరిశుభ్రతకు కేంద్రాలుగా మారాయని వాకర్స్ పేర్కొంటున్నారు. సుందరీకరణ అనంతరం.. నిర్వహణ లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందంటున్నారు. పేరుకుపోయిన గుర్రపుడెక్క వలన ఉదయం, సాయంత్రం నడక, వ్యాయామం చేయలేక పోతున్నామని వాపోతున్నారు. దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చెరువుల్లో పరుచుకున్న గుర్రపుడెక్కను తొలగించడంతో పాటు.. చెత్తాచెదారాన్ని తీసివేయాలని కోరుతున్నారు.

నడవలేక పోతున్నాం..



ఇది వరకు ఉదయం, సాయంత్రం చెరువు వద్ద కాలనీవాసులమంతా వాకింగ్, వ్యాయామం చేసేవాళ్లం. కొంతకాలంగా చెరువుల పరిరక్షణ ఎవరూ పట్టించుకోకపోవడంతో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. దీంతో కొద్దిసేపు కూడా చెరువుల వద్ద ఉండలేకపోతున్నాం. అధికారులు స్పందించి చెత్తను, గుర్రపుడెక్కను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలి.

– వంటేరు నర్సింహారెడ్డి, కాలనీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మీర్‌పేట: మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని లెనిన్‌నగర్ ఏఈ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ బడంగ్‌పేట ఫీడర్ పరిధిలోని భీష్మానగర్, షిర్డీ ఎన్‌క్లేవ్, సాయి గోకుల్, సాయినగర్, రైతుబజార్, లెనిన్‌నగర్, హుడాకాలనీ, అన్నపూర్ణకాలనీ, బృందావన్‌కాలనీ, చింతలకుంట, లెనిన్‌నగర్ ఓల్డ్ విలేజ్‌లో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, 11కేవీ జనప్రియ ఫీడర్ పరిధి ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీ, అయోధ్యనగర్ (ఓల్డ్–న్యూ), జనప్రియా మహానగర్‌లో మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు, 11కేవీ ప్రశాంతిహిల్స్ ఫీడర్ కింద షిర్డీనగర్, శేషాద్రినగర్, మాధురిపురికాలనీ, కాకతీయకాలనీ, సాయిబాలాజీ టౌన్‌షిప్, సీతాహోమ్స్ ఫేజ్–2,3, శివసాయినగర్, న్యూ బాలాజీనగర్, పీఎస్ఆర్ నగర్, సిర్లాహిల్స్ ప్రధాన రహదారిలో ఉదయం 9 నుంచి 9.30 గంటల వరకు సరఫరాలో అంతరాయం కలగనుందని ఏఈ పేర్కొన్నారు.

లలితానగర్ ఫీడర్ పరిధిలో..

11కేవీ లలితానగర్ ఫీడర్ పరిధి లలితానగర్, గాయత్రినగర్, జిల్లెలగూడ, బండి సత్తయ్య కాలనీ, కమలా నెహ్రూనగర్, సీతాహోమ్స్, వెంకటేశ్వర కాలనీల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, 11కేవీ నందిహిల్స్ ఫీడర్ కింద టీచర్స్‌కాలనీ, నాగార్జునహిల్స్, కేఆర్‌ఆర్ హిల్స్, చైతన్యహిల్స్, నందిహిల్స్‌లో ఉదయం 9 నుంచి 9.30 గంటల వరకు, 11కేవీ డీఆర్‌డీఎల్ కాలనీ ఫీడర్ పరిధిలో ప్రశాంతిహిల్స్, నందిహిల్స్ రోడ్ నం. 1,2, డీఎల్‌ఆర్‌ఎల్ కాలనీల్లో ఉదయం 9.30 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని మీర్‌పేట ఏఈ బాలాగౌడ్ తెలిపారు. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

తుక్కుగూడలో..

తుక్కుగూడ: తుక్కుగూడ పురపాలిక కేంద్రంలోని సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా శనివారం తుక్కుగూడ పురపాలిక పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని మహేశ్వరం ఏఈ చక్రపాణి తెలిపారు. తుక్కుగూడ, సర్దార్‌నగర్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని, వినియోగదారులు సహకరించాలన్నారు.

హుడాకాంప్లెక్స్‌లో..

హుడాకాంప్లెక్స్: మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ డివిజనల్ ఇంజినీర్ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ నేతాజీనగర్, ఆర్‌కేపురం ఫీడర్ల పరిధి కాలనీలలో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, 11కేవీ పోస్టాఫీసు ఫీడర్ కింది కాలనీల్లో ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, 11కేవీ మన్సూరాబాద్ ఫీడర్ పరిధి ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి 10 గంటల వరకు, 11కేవీ న్యూనాగోలు, సాయినగర్, వెంకటరమణకాలనీలలో మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు, 11కేవీ మోర్, అష్టలక్ష్మి, విష్ణు థియేటర్ ఫీడర్ల పరిధిలోని కాలనీలలో మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు, 11కేవీ యాదవనగర్ ఫీడర్ పరిధిలో సాయంత్రం 4.30 నుంచి 5.30 గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ అంతరాయానికి చింతిస్తున్నామని, వినియోగదారులు సహకరించాలన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

మండల వైద్యాధికారి నిఖిత


కేశంపేట: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో వైద్యశాఖ అధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వరకు చేపట్టిన ర్యాలీలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సదర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ నిఖిత మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మనతోనే మలేరియా అంతమవ్వాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది నర్సింహారెడ్డి, శేఖర్, పార్వతమ్మ, కృష్ణవేణి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మలేరియా నిర్మూలనకు కృషి

షాబాద్: మలేరియా వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని చందనవెల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ ప్రణీత్ అన్నారు. శుక్రవారం మలేరియా దినోత్సవం సందర్భంగా చందనవెల్లి గ్రామంలో సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య పరీక్షలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజలకు పరిసరాలను శుభ్రం ఉంచుకుంటూ దోమలు రాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ సుందర్‌నాయక్, వైద్య సిబ్బంది కళావతి, నీలరాణి, గోపాల్, సువర్ణ, నవీన్ పాల్గొన్నారు.

హజ్ యాత్రికులు నిబంధనలు పాటించాలి

గోల్కొండ: హజ్ యాత్రికులు తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని గోల్కొండ డివిజన్ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ అన్నారు. శుక్రవారం ఆయన గోల్కొండ ఏరియా ఆసుపత్రిలో హజ్ యాత్రకు ఎంపికైన వారికి జరుగుతున్న వాక్సినేషన్ సెంటర్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి వైద్యులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం హజ్ యాత్రికులకు సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మక్కానగరంతో పాటు మదీనాలో కూడా ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన హజ్ యాత్రికులు ఉంటారన్నారు. పవిత్ర మసీదుల్లో కాలయాపన చేయకుండా తమవెంట ఉన్న హజ్ గైడ్ ఆదేశాలను, సూచనలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. తమకు కేటాయించిన గ్రూప్ వారితోనే హజ్‌యాత్ర పూర్తయ్యే వరకు ఉండాలన్నారు. ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని, తమ వెంట తెచ్చుకున్న మందులను క్రమం తప్పకుండా వాడాలన్నారు. వాక్సినేషన్ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.వి.శ్రీనివాసరావును అభినందించారు. కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్‌ఎంవో డాక్టర్ రాకేష్‌కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆబేద్ బాయ్, మోహిన్ తదితరులు పాల్గొన్నారు.



హజ్ యాత్రికులతో మాట్లాడుతున్న గోల్కొండ డివిజన్ ఏసీపీ సయ్యద్ ఫయాజ్

దోమల నియంత్రణపై అవగాహన

హుడాకాంప్లెక్స్: దోమలను నియంత్రించేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని సరూర్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ అర్చన అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని శానిటేషన్ సిబ్బందితో కలిసి శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇళ్లలోని పూల తొట్లలో నీరు ప్రవహించేలా చేయాలని, నీరు నిల్వ ఉండే పాత్రలను వారానికి ఒకసారి ఖాళీ చేయాలని సూచించారు. ఆరోగ్య కేంద్రాల్లో ఆర్‌డీటీ, మలేరియా నిర్ధారణ పరీక్షల కిట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. దోమలతోనే మలేరియా, ఫైలేరియా, డెంగీ, చికున్‌గున్యా వంటి జ్వరాలు సోకుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంటమాలజీ అధికారులు సుధాకర్, డా.రఘు, చంద్రశేఖర్, మాధవరెడ్డి పాల్గొన్నారు.

సివిల్ సర్వీసెస్‌లో షాద్‌నగర్ విద్యార్థి సత్తా

విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మనోహర్, నాగమణి దంపతులు

షాద్‌నగర్: పట్టణానికి చెందిన రిటైర్డ్ జడ్జి మనోహర్, రిటైర్డ్ సీడీపీఓ నాగమణి దంపతుల కుమారుడు భరద్వాజ్ యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్‌లో 905 ర్యాంకును సాధించారు. భరద్వాజ్ 1 నుంచి 10వ తరగతి వరకు పట్టణ సమీపంలోని మరియారాణి శాంతి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించాడు. ఈ సందర్భంగా శుక్రవారం భరద్వాజ్ కుటుంబ సభ్యులు పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. భరద్వాజ్ ప్రస్తుతం ఢిల్లీలో ఇంటలిజెంట్ బ్యూరోగా విధులు నిర్వర్తిస్తున్నారు. పాఠశాలలో చదువుకున్న విద్యార్థి భరద్వాజ్ ఉన్నత విద్యను అభ్యసించి యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్‌లో ర్యాంకు సాధించడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

అనుమతి లేని నిర్మాణాలపై చర్యలు

కడ్తాల్: అనుమతి లేకుండా ఇళ్ల నిర్మాణం చేపడితే చర్యలు తీసుకుంటామని కడ్తాల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అల్లాజీ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ఇటీవల ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండా నిర్మాణాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఈ మేరకు సర్వే నంబర్ 8లోని ఓ వెంచర్‌లో అనుమతి లేకుండా చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను పరిశీలించామని, నిర్మాణం నిలిపివేయాలని నిర్మాణ దారులకు నోటీసులు ఇచ్చామని పేర్కొన్నారు. ఇదే విషయమై ఠాణాలో ఫిర్యాదు చేశామని చెప్పారు. సరైన పత్రాలతో, పంచాయతి పర్మిషన్ తీసుకున్న తర్వాతే ఇంటిని నిర్మించుకోవాలని సూచించారు. నివాసాలు, స్థలం క్రయవిక్రయాల్లోనూ పత్రాలను సరి చూసుకొని ముందడుగు వేయాలని వివరించారు.

ఆయిల్‌పామ్ సాగుకు సబ్సిడీ

మండల ఉద్యాన అధికారి హిమబిందు

కేశంపేట: రైతులు పామాయిల్ సాగు చేపట్టి ప్రభుత్వం సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని మండల ఉద్యాన అధికారి హిమబిందు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అల్వాల రైతు వేదికలో పామాయిల్ సాగుపై రైతులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హిమబిందు మాట్లాడుతూ.. పామాయిల్ పంటకు చీడపురుగుల బెడద తక్కువగా ఉంటుందన్నారు. ప్రభుత్వం పంట సాగుకు సబ్సిడీపై మొక్కలు, డ్రిప్ సౌకర్యం కల్పిస్తుందని చెప్పారు. రైతులు పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాల్యూ ఆయిల్ కంపెనీ ప్రతినిధులే కొనుగోలు చేస్తారని వివరించారు. మూడేళ్ల వరకు అంతర పాటల సాగుతో అధిక ఆదాయం ఆర్జించవచ్చన్నారు. పంటలో వైరస్ సోకితే లింగాకర్షక బుట్టలను ఎకరానికి రెండు చొప్పున్న వాడాలని సూచించారు. ఎకరాకు ఎనిమిది నుంచి 12 టన్నుల దిగుబడిని సాధించవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్యూ ఆయిల్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ రామ్మోహన్, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు వినయ్, సుధ, నిఖిల్, రాజేశ్వరి, ప్రశాంత్, వాల్యూ అయిల్ కంపెనీ ఫీల్డ్ అధికారి నవీన్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన రైతులు

ఉగ్రదాడి పిరికిపంద చర్య



బడంగ్‌పేట్: బాలాపూర్‌లో కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న నాయకులు, ప్రజలు

- ముష్కరులను అంతమొందించాలి
- నాయకులు, ప్రజాసంఘాల డిమాండ్

బడంగ్‌పేట్: కశ్మీర్ పహల్గాంలో అమాయకులపై ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్యని రాజకీయ నాయకులు, ప్రజాసంఘాల నేతలు మండిపడ్డారు. దాడికి నిరసనగా.. శుక్రవారం కొవ్వొత్తులతో ర్యాలీ తీశారు. మృతులకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగురింత పారిజాత, బీజేపీ కార్యవర్గ సభ్యుడు కొలన్ శంకర్‌రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ లక్ష్మి, మాజీ కార్పొరేటర్లు మనోహర్, ప్రభాకర్‌రెడ్డి, మహేశ్వరి, గిరీష్, అమ్ము, కృష్ణంరాజు, నరేందర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

రోహింగ్యాలను సాగనంపాలి

పహాడీషరీఫ్: బాలాపూర్ మండల పరిధిలో అక్రమంగా నివాసం ఉంటున్న రోహింగ్యాలను వెంటనే వారి దేశానికి పంపాలని బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు లిక్కి విజయేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. బాలాపూర్ రాయల్ కాలనీలో బర్మా దేశానికి చెందిన రోహింగ్య ముస్లింలు శరణార్థుల ముసుగులో వేల సంఖ్యలో నివాసం ఉంటున్నారని తెలిపారు. గతంలో వీరితో కలిసి ఉన్న ఓ ఉగ్రవాదిని పోలీసులు అరెస్ట్ చేశారని గుర్తుచేశారు. దేశానికి ముప్పుగా ఉన్న వీరిని, పాకిస్థానీయులను పంపించినట్లుగా పంపించాల్సిన అవసరం ఉందన్నారు. కశ్మీర్‌లో అమాయకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాద సంస్థను ఏరి పారెయ్యాలని డిమాండ్ చేశారు.

ఉగ్రదాడి దారుణం

తుక్కుగూడ: జమ్ముకశ్మీర్ పహల్గాంలో టూరిస్టులపై ఉగ్రవాదుల దాడి దారుణమని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. శుక్రవారం తుక్కుగూడ పురపాలిక కేంద్రంలో ఆపార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, మృతులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ అధ్యక్షురాలు బరిగెల హేమలత, నాయకులు పాల్గొన్నారు.



తుక్కుగూడ: ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

రజతోత్సవసభను జయప్రదం చేయాలి

జెడ్పీటీసీ మాజీ సభ్యుడు అవినాశ్‌రెడ్డి

షాబాద్: వరంగల్‌లో ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్‌ఎస్ రజతోత్సవ మహాసభను జయప్రదం చేయాలని షాబాద్ జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అవినాశ్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచులను ఎక్కువ సంఖ్యలో గెలిపించుకొని బీఆర్‌ఎస్ సత్తాను చాటాలన్నారు. కేసీఆర్ ప్రసంగించే ఈ రజతోత్సవ సభకు రైతులు, ఉద్యమకారులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు నర్సింగ్‌రావు, శ్రీరాంరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు శ్రీనివాస్‌గౌడ్, నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్‌యాదవ్, భూపాల్‌రెడ్డి, చాంద్‌పాషా, రాంచంద్రారెడ్డి, గణేష్‌గౌడ్, కుమ్మరి దర్శన్, ఇమ్రాన్, ముఖ్రంఖాన్, సుధాకర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, పాండురంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పాండు, రాంమోహన్‌గుప్తా తదితరులున్నారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

మాడ్గుల: రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కాంగ్రెస్ మాడ్గుల మండల అధ్యక్షుడు బట్టు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న మోదీ ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్లమెంటు వేదికగా కేంద్ర మంత్రి అమిత్ షా అంబేడ్కర్ పై చేసిన వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర నాయకుడు రాంరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పాండు గౌడ్, నాయకులు కొండల్ రెడ్డి, సాయిరెడ్డి, జగన్, నర్సింహ్మా, దళపతి, బాబా, జంగయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

సమానత్వం కల్పించడమే లక్ష్యం

తుర్కయంజాల్: ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం కల్పించడమే రాజ్యాంగ లక్ష్యమని టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్‌రెడ్డి అభిషేక్ రెడ్డి అన్నారు. పార్టీ పిలుపు మేరకు శుక్రవారం తుర్కయంజాల్‌లో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాజ్యాంగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ తీశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర చారి, పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు కొత్తకుర్మ శివ కుమార్, రాష్ట్ర సేవాదళ్ వైస్ ప్రెసిడెంట్ దాసు, పార్టీ మున్సిపల్ అధ్యక్షురాలు మంగమ్మ, మాజీ కౌన్సిలర్ సునీల్, నాయకలు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



మాడ్గుల: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి